# విలేకరులు కావలెను

ప్రముఖ సూర్య జాతీయ దినపత్రికలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో

లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ రూరల్, అశ్వాపురం, మణుగూరు రూరల్, కరకగూడెం, అశ్వారావుపేట రూరల్, చర్ల, భద్రాచలం(కల్చరల్)

పనిచేయుటకు అనుభవం కలిగిన విలేకరులు కావలెను

వివరాలకు : జిల్లా బ్యూరో ఎండి షఫీ, సెల్ : 97047 43255



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం 20, ఏప్రిల్, 2024





# మోడీ తోనే అభివృద్ధి సాధ్యం

- దేశం మొత్తం మోడీ పాలనను కోరుకొంటుంది
- ఖమ్మం లో బి.జేపి భారీ ర్యాలీ
- తాండ్ర వినోద్ రావు గెలుపు ఖాయం
- బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ అవినీతిమయం
- డైనమిక్ వినోద్ రావు ను గెలిపిస్తే ఖమ్మం మళ్ళీ వస్తా
- రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్







2 లో..

ఖమ్మం, (సూర్య బ్యూరో): దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ ఈ దేశానికి చేసింది శూన్యమని, నరేంద్ర మోడీ తోనే అభివృద్ధి సాధ్యమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. పేదరికం నిర్మూలిస్తామని నెహ్రూ, ఇందిర, రాజీవ్ చెబుతూ వచ్చినా ఏమీ చేయలేకపోయారని, మోడీ గత పదేళ్ళలో 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చారని ఆయన అన్నారు. ఖమ్మం పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ వేసిన సందర్భంగా ఖమ్మం పట్టణంలో శుక్రవారం జరిగిన భారీ రోడ్ షో లో పాల్గొని రాజ్ నాథ్ సింగ్ ప్రసంగించారు.



2 లో..

## నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి వినోద్ రావు

**ఖమ్మంలో ఈ సారి కమలమ వికాసం ఖాయం పొంగులేటి సుధాకర్ రెడ్డి**

ఖమ్మం, (సూర్య బ్యూరో): ఖమ్మం లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని కర్ణాటక- తమిళనాడు బీజేపీ కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి బలపర్చారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను

## నమోదు చేయాలి




2లో

**ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటినుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల ఖర్చు వివరాలను నమోదు చేయాలి**

**ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాద్ కృష్ణస్వామి, శంకర్ ఆనంద్ మిశ్రా**

ఖమ్మం, (సూర్య బ్యూరో): లోకసభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ లు వేసిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఖమ్మం లోకసభ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రా లు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో



2లో

ఎస్ ఎస్ ఈకో మోటార్స్ షో రూంను

## ప్రారంభించిన మంత్రి తుమ్మల

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హెలికాప్టర్ ను

## తనిఖీ చేసిన ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్



2లో

# మోడీ తోనే అభివృద్ధి సాధ్యం





మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వివిధ కళా రూపాల ప్రదర్శన నడుమ జై శ్రీరామ్, జై భారత్, జై మోడీ నినాదాలతో ఖమ్మం పట్టణం హోరెత్తింది. సర్దార్ పటేల్ స్టేడియం లో ప్రత్యేక చాపర్ లో సికింద్రాబాద్ నుంచి వచ్చిన రాజ్ నాథ్ కు వినోద్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ధర్మా రావు, ప్రేమేందర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్, ప్రభారీ శ్రీకాంత్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాకారుల సందడి మధ్య ఎర్రటి ఎండలో రోడ్ షో సాగింది. పూలతో ముస్తాబైన ప్రచార రథం పై నుంచి నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ జిల్లా పరిషత్ సెంటర్ వరకూ ఉత్సాహభరితంగా సాగిన ర్యాలీలో పాల్గొన్నారు. జడ్పీ సెంటర్ లో అశేష జనవాహినినుద్దేశించి రక్షణ మంత్రి ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో బీజేపీ పాత్ర ఎంతో ఉందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీ ఆర్ ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, అలాంటి చెడ్డ ప్రభుత్వాన్ని ఇంటికి పంపినందుకు తెలంగాణ ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. అవినీతి, కుంభకోణాల విషయంలో బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని చెప్పారు. పదేళ్ల మోడీ పాలనలో ఒక్కరూ ప్రభుత్వాన్ని వేలెత్తి చూపలేరని అన్నారు. మోడీ ది చెప్పింది చేసే ప్రభుత్వం అని రాజ్ నాథ్ పేర్కొన్నారు. 370 అధికరణ ను, ట్రిపుల్ తలాక్ లను రద్దుచేస్తామని మాటిచ్చి ఆ పనులు చేశామని, అయోధ్యలో రామాలయాన్ని నిర్మిస్తామని చెప్పి నిర్మించామని ఆయన గుర్తుచేశారు. తాజా మానిఫెస్టో లో పేర్కొన్నట్లు ఉమ్మడి పౌర స్మృతిని తెచ్చితీరతామని ఆయన స్పష్టంచేశారు. అంతర్జాతీయ యవనిక మీద భారత్ గొప్ప పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పై రాజ్ నాథ్ సింగ్ ప్రశంసలు కురిపించారు. వినోద్ రావు డైనమిక్ అభ్యర్థి అనీ, సేవా రంగంలో ఆయన కమిట్మెంట్ తిరుగులేనిదని అభినందించారు. వినోద్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కృతజ్ఞతలు చెప్పడానికి మళ్ళీ ఖమ్మం వస్తానని ఆయన మాటిచ్చారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ – ఖమ్మం అభివృద్ధి చెందాలంటే ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. బీజేపీ గోల్డెన్ ప్రభుత్వం కావాలో, కాంగ్రెస్ రోల్డ్ గోల్డ్ కావాలో ప్రజలే తేల్చుకోవాలని అన్నారు. ఢిల్లీలో తల్లి, కొడుకు, కూతురు కాంగ్రెస్ ను ఏలుతుంటే, ఖమ్మం లో ఒక డిప్యూటీ సీ ఎం తన భార్యకు టికెట్ అడుగుతుంటే, ఇద్దరు మంత్రుల్లో ఒకరు తన కుమారుడికి, మరొకాయన తమ్ముడికి టికెట్ కావాలని కోరుతున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి బీజేపీ ఎంపీ తోనే సాధ్యమని ఆయన చెప్పారు. ర్యాలీనుద్దేశించి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ– అభివృద్ధి పథంలో భారత్ ను పరుగులు పెట్టిస్తున్న ఘనత మోడీ దే అన్నారు. వినోద్ రావును మెజారిటీ తో గెలిపించాలని నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ రోడ్ షో లో పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఈకో మోటార్స్ షో రూంను
## ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం,(సూర్య బ్యూరో): రఘునాధపాలెం మండలం గణేష్ గార్డెన్ ఎదురుగా ఇల్లందు రోడ్డు ఎస్.ఎస్ ఇకో మోటార్స్ షో రూం ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత,టెక్స్ టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లోకార్పొరేటర్లు మలిదు వెంకటేశ్వర్లు , మలిదు జగన్ ,లకావత్ సైదులు, ముఖ్య నాయకులు తుపాకుల యలగొండ స్వామి,మందడపు మనోహర్,మారం కరుణాకర్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు





## రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హెలికాప్టర్ ను
## తనిఖీ చేసిన ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్

ఖమ్మం, (సూర్య బ్యూరో): లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం ఖమ్మం జిల్లాకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రయాణించిన హెలికాప్టర్ ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ వున్నారు.

## మంత్రి తుమ్మల పై జరిగిన కుట్ర కోణం పై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం, (సూర్య బ్యూరో): వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై కుట్ర కోణంలో నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు తుమ్మల నాగేశ్వరరావు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి ఖమ్మం నియోజకవర్గం నుండి పోటీ చేసిన తుమ్మల బి ఆర్ ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పై 50 వేల పై చిలుకు ఓట్లతో విజయం సాధించిన విషయం తెలిసిందే , అయితే ఎన్నికల సమయంలో తుమ్మలపై దాడికి ఓ మాజీ అధికారి, మరో ప్రముఖ వైద్యులు కలిపి కుట్ర పన్నారని వార్తా పత్రికలో వచ్చిన కదనం పై స్పందించి ఈ కుట్రపై పోలీసు వారు సమగ్ర దర్యాప్తు జరిపి కుట్రకు అసలు సూత్రధారులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి విడుదల చేసిన



ప్రకటనలో డిమాండ్ చేశారు. వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, పి సి సి సభ్యులు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ , పి సి సి సభ్యులు జిల్లా ఓ .బి. సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ తదితరుల పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి వినోద్ రావు

మొదటి పేజీ తరువాయి



బీజేపీ ఖమ్మం అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్ వారి వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ నామినేషన్ పాత్రలను స్వీకరించారు. అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతూ– నామినేషన్ వేసిన వినోద్ రావు కు అభినందనలు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని సుధాకర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందనీ, ఎన్డీఏ పొందే 400 పై చిలుకు నియోజకవర్గాల్లో ఖమ్మం కూడా ఉంటుందని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి అమలు పరిచిన సంక్షేమ పథకాలను చూసి దేశ ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అయిదవ స్థానంలో ఉందని, మూడో సారి బీజేపీ కి ఓటు వేసి వారిని ప్రధానిగా చేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో మన దేశం మూడవ స్థానానికి వెళ్తుందని అన్నారు. వినోద్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న మోడీ ని మళ్ళీ ప్రధానిగా గెలిపించాలని అన్నారు. తన విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయడానికి ముందు వినోద్ రావు కుటుంబ సమేతంగా పట్టణంలోని శ్రీ స్తంబాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో స్వామి వారి ఆశీస్సులతో ఖమ్మం ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వంశ రాజు, మాజీ మంత్రి సుజన కృష్ణ రంగారావు తో పాటు బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను నమోదు చేయాలి

మొదటి పేజీ తరువాయి

వ్యయ పరిశీలకులు, ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖర్చు నిఘా బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని తెలిపారు. డబ్బు, మద్యం, ప్రలోభాల రహిత ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకు ఖాతాలపై నిఘా ఉంచాలన్నారు. డిజిటల్ లావాదేవీలు, అనుమానాస్పద లావాదేవీలను తనిఖీలు చేయాలన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, ఎస్ఎస్టి ల ప్రదేశాలు మార్చుతూ ఉండాలని అన్నారు. జప్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెద్దమొత్తంలో నగదు జప్తు జరిగినప్పుడు ఐటి శాఖకు సమాచారమిచ్చి, నియమ నిబంధనలను పాటించాలన్నారు. విదేశీ కరెన్సీ పట్టుబడ్డప్పుడు ఇడి కి సమాచార మివ్వాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినట్లు, ప్రింటర్, ప్రచురణకర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం 127 ఏ ప్రకారం నిబంధలను పాటించాలని అన్నారు. ఎంసిఎంసి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయ నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారీ దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని, సోషల్ మీడియా పై పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, మద్యం పంపిణి పై ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి లు తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయన్నారు. 24 ఫ్లైయింగ్ స్క్వాడ్, 45 ఎస్ఎస్టి టీములు ఏర్పాటుచేసి పటిష్ట నిఘా పెట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటుచేసి సి–విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదుల పరిష్కారం, నిఘా బృందాల పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సువిధ సింగిల్ విండో ద్వారా ఎన్నికల సంబంధ అన్ని అనుమతులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి 155 దరఖాస్తులు రాగా, 109 పరిష్కరించినట్లు, 22 తిరస్కరణకు గురికాగా, 2 పరిశీలనలో, 14 పెండింగులో, 8 దరఖాస్తులు రద్దు అయినట్లు ఆయన అన్నారు. సాధారణ పౌరులకు ఇబ్బందులు కలగకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు, అనుమానాస్పద, ఎన్నికల ప్రభావానికి వినియోగిస్తారనే అనుమానితాలపై చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, 12 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటుచేసి, తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహనాన్ని తనిఖీలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. స్థానిక పోలీసులు తనిఖీలు చేస్తున్నారని, పోలింగ్ కు ముందు డ్రై డే నాడు మిర్రర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, శిక్షణ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరాం, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ నిఘా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ట్రాక్టర్ రివర్స్ పోటీలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :**






మండల పరిధిలోని ఇనగాలి గ్రామంలో అంకమ్మతల్లి, మహాలక్ష్మి తల్లుల తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా శుక్రవారం మండల స్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ పోటీల్లో 25 టీములు పాల్గొన్నట్టు కమిటీ వారు తెలిపారు. ట్రాక్టర్ రివర్స్ పోటీలో ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతులను సఖీనవీడు గ్రామానికి చెందిన యరమల భాస్కర్ రెడ్డి యూత్ సభ్యులు మల్లారపు శ్రీనివాసరావు, చిన్నం రామకృష్ణ,యరమల నర్సిరెడ్డి, గెలుపొందారు. ఈ ప్రైజులని 21 వ తారీకు ఆదివారం అందజేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# తాండ్ర వినోద్ రావు గెలుపు ఖాయం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 13 ఖమ్మం నగరం రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు ఖాయమని భారతీయ జనతా పార్టీ ఖమ్మం టూ టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు కొప్పుల లక్ష్మీనరసింహారావు అన్నారు దేశం అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ చేసిన పనులే దేశ ప్రజలు బిజెపి పార్టీకి బ్రహ్మ రథం పడుతున్నారని స్వార్ధంగా ప్రజాసేవ చేసే పార్టీ బిజెపి అని అన్నారు మోడీకి వస్తున్న ప్రజా ఆదరణ చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అనవసరపు రాధాంతాలు చేస్తున్నాయని మండిపడ్డారు మోదీ తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ప్రపంచ దేశాలు మోడీ పాలనను హర్షిస్తున్నాయని మద్యానికి డబ్బుకు ఆశపడి అమ్ముడుపోకుండ ప్రజల కోసం పని చేస్తే అభ్యర్థినీ చూసి ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేస్తామని అన్నారు మోడీకి వస్తున్న ఆదరణ చూసి తాండ్ర వినోద్ రావు

### మళ్లీ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తుంది

### మోడీ పాలనను ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయి

### తాండ్ర వినోద్ రావు విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తాం

### చెప్పింది చేయడమే బిజెపి లక్ష్యం

### ఖమ్మం టూ టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు

### కొప్పుల లక్ష్మినరసింహారావు

నాయకత్వ లక్షణాలకు తోడై భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో భాగంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు

# బాల్య వివాహాలను అరికట్టాలి





**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని మంగళ్ తండా గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు మండల అంగన్వాడి సూపర్వైజర్ ఉమ మాట్లాడుతూ, భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, బాలకార్మికుల నిర్మూలన, మహిళల అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె గ్రామ ప్రజలకు సూచించారు. క్షేత్రస్థాయిలో విచారిస్తే బాల్య వివాహాలు అధిక సంఖ్యలో జరుగుతున్నయని, స్త్రీ, పురుష జనాభా నిష్పత్తిని గమనిస్తే దేశంలో బాలుర కంటే బాలికల సంఖ్య చాల తక్కువగా ఉందని, భ్రూణహత్యలకు పాల్పడడం కూడా దీనికి కారణమన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడపిల్ల వివాహాలకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నదని అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,గ్రామ కార్యదర్శి రమేష్, అంగన్వాడి టీచర్స్ బానోత్ కవిత, నీలమ్మ ,భద్రమ్మ ,ఆశ వర్కర్, తల్లులు, గర్భిణీ, బాలింతలు, బాలికలు , అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# కాలి బూడిదైన ద్విచక్ర వాహనం

**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**



నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం హెూండా షైన్ కాలి బూడిద అయిన సంఘటన ముచ్చర్లలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జాలె శివ మధ్యాహ్నం సమయంలో తన పంట చేను వద్దకు పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్లి, బైక్ ను చేను సమీపంలో నిలిపాడు. పని ముగించుకొని రెండు గంటల తర్వాత బండి వద్దకు వచ్చి చూడగా అగ్నికి కాలిపోయి ఉంది. బండి కొని ఏడాది కూడా గడవకముందే ఎండ వేడిమీ, మంటలు కారణంగా కాలిపోయిందని బాధితుడు వాపోయాడు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపాడు

# నూతన వధూవరులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం

**ఖమ్మం, సూర్య బ్యూరో:**

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం లోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో రావుల వీరారెడ్డి కుమార్తె వివాహానికి, రేగులతండా లో ధరావత్ సంతూ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. అదేవిధంగా కూసుమంచి మండలం కొత్తతండా లో వడిత్య లచ్చు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో, నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన ఆతుకూరి గోవిందు కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన తూము మోహన్ రావు కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.











# ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

బాధిత కుటుంబానికి 10 లక్షల చెక్కును అందజేసిన మల్లిబాబు యాదవ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత భరోసా లభిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పంగిడి గ్రామానికి చెందిన భుక్యా కబీర్ రెండు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 50000రూపాయల పాలసీ తీసుకున్నారు. ఇటీవల కాలంలో ఆయన అనారోగ్యంతోమృతి చెందడంతో నామిని అయిన భుక్యా శశికి 10 లక్షల రూపాయల చెక్కును మల్లి బాబు యాదవ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం అట్లా సురేష్ శుక్రవారం ఆ గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా ఆర్థికంగా ఇన్సూరెన్స్ కాపాడుతుందని వెల్లడించారు. తమ తమ భద్రతతో పాటు కుటుంబ భద్రత కోసం ప్రతి కుటుంబం ఇన్సూరెన్స్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇన్సూరెన్స్ పాలసీ కట్టిన వ్యక్తికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటే వడ్డీ బోనస్ తో కలిపి ఇన్సూరెన్స్ కంపెనీలు డబ్బులు చెల్లిస్తాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించిన దాంట్లో కొంత మొత్తం ఇన్సూరెన్స్



చేయించుకోవాలని సూచించారు. ప్రజలు రైతులు తమ తమ వాహనాలకు, పంటలకు, పశువులకు, ఇతర జంతువులకు ఇన్సూరెన్స్ చేయించుకుంటారని కానీ తమకు తాము మాత్రం ఇన్సూరెన్స్ చేయించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పాలసీలు చేయించుకోవాలని అది భవిష్యత్ తరాలకు బంగారు బాటలో వేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజనల్ మేనేజర్ కుంచాల చిరంజీవి , ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిన్ని సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున్ రావు, ఎగ్జిక్యూటివ్ మేనేజర్లు రాంబాబు, వెంకటకృష్ణ నాగరాజు కోటేశ్వరరావు డివో శివ పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పైనుండి పడి కల్లు గీత కార్మికుడు మృతి

### ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి కల్లు గీత కార్మికుడు మృతి చెందాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

**తిరుమలాయపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**

తిరుమల పాలెం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి కల్లుగీత కార్మికుడు మృతి చెందాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలయపాలెం మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు మల్లారపు వెంకన్న (52 )సంవత్సరాలు శుక్రవారం ఉదయం తాటి చెట్టు పైనుండి కిందపడ్డాడు చెట్టు కింద ఉన్న రాయి తగిలి ఆ పక్కనే ఉన్న బావిలో పడ్డాడు దీంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు ఎస్సై గిరిధర్ రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు అనంతరం మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతుడి భార్య నర్సమ్మ కుమార్తె కుమారుడు ఉన్నారు మృతుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.



# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్



**బోనకల్ సూర్య మేజర్ న్యూస్:**
త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని ముష్టికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని 105, 106, 107 గదులను మరియు పోలింగ్ కేంద్రం ఆవరణలోని టాయిలెట్లను మరియు ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద భద్రతకట్టుదిట్టంగా వుండాలి



**బోనకల్, సూర్య మేజర్ న్యూస్:**
పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద భద్రత కట్టుదిట్టంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు తరుణ్ ప్రసాద్ కృష్ణస్వామి అన్నారు. శుక్రవారం ఆయన ఎఆర్ఓ, ఖమ్మం ఆర్డీవో గుంటుపల్లి గణేష్ తో కలిసి బోనకల్ మండల కేంద్రంలోని ఇంటర్ బోర్డర్ చెక్పోస్ట్ ఎస్ఎస్టి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాటిక్ సర్వే లెన్స్ టీమ్ రిజిష్టర్ పరిశీలించి అన్ని వాహనాలు తనిఖీ చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహనాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఏఈఈ నవీన్ కుమార్ తదితరులున్నారు.

# మద్యం మత్తులో కారు బీభత్సం

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
ఓ వ్యక్తి మద్యం మత్తులో కారు నడుపుతూ హల్చల్ చేశాడు. పట్టణం పరిధిలోని పాత సెంటర్ లో ఎదురుగా వస్తున్న బైక్ ను, ట్రాలీ ఆటోను కార్ తో ఢీ కొట్టి అంతటితో ఆగకుండా విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న మహిళలకు గాయాలు కావటంతో ఆసుపత్రికి తరలించారు. అతిగా మద్యం సేవించి నిర్లక్ష్యంగా కారు నడపడం కారణంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ప్రమాదానికి కారణమైన మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టారు. వాహనాలను తీసివేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.



# ప్రజలకూ సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి..

**దెందుకూరు పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డి యం., హెచ్. ఓ .డా. సైదులు**
**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




మండల పరిధిలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మడపల్లి బస్తీ దవాఖానాలు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సైదులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని రికార్డులను, మందులను పరిశీలించారు. ఆస్పత్రిలోని సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఆసుపత్రిలోని వసతులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన



సేవలు అందిస్తున్నరా లేదని రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం మడుపల్లి బస్తీ దావఖన ఆయన కొత్తగా వచ్చిన వైద్య సిబ్బంది పారా మెడికల్ సిబ్బంది నీ బస్తీ దావఖన సేవలు బ్లడ్ శాంపిల్ టార్గెట్ గురించి మరియు రోజు వారి ఓపిసేవలు యొక్క రికార్డులు తనిఖీ చేసి తగు సూచనలు కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి నీలోహనా మేడం ఆరోగ్య శాఖ జిల్లా మాస్ మీడియా అధికారి కాసినాధ్ , వైద్య సిబ్బంది పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
ఎల్ రాజేందర్ గౌడ్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేందర్ గౌడ్ శుక్రవారం సత్తుపల్లి మండలం లోని రేజర్ల, కొత్తూరు, గౌరిగూడెం, కిస్టారం, చెరుకుపల్లి,యాతలకుంట, నారాయణ పురం,రామగోవిందాపురం అమ్మ అదర్శ పోలింగ్ స్టేషన్లు సందర్శించి ,ఏర్పాట్లకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. గంగారం బోర్డర్ చెక్ పోస్ట్ పరిశీలించి ఏ ఒక్క వాహనాన్ని మినహాయింపు లేకుండా ప్రతి వాహనాన్ని పరిశీలించిన తర్వాతనే పంపాలని సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. మీరు వెంట సత్తుపల్లి తాసిల్దార్, ఎంపీడీవోలు ఉన్నారు.





## బారసాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
ప్రముఖ కళాకారుడు సాయి శ్రీనివాస్ మనుమడు మేదాన్ష్ బారసాల వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నారావు , కొప్పుల నరేందర్ రెడ్డి, కమల్ పాషా,మానుకోట ప్రసాద్,నాగేశ్వరావు,టోపీ శ్రీను, సాయి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**వైరా. సూర్య రూరల్ న్యూస్:**
ఎండ తీవ్రత నుండి ప్రతి ఒక్కరు తమను తాము కాపాడుకునే విధంగా తగు జాగ్రత్తలు పాటించాలని అవసరముంటే మాత్రమే బయటికి రావాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో ఆఫీస్ వద్ద మిల్లులో పనిచేసే కార్మికులకు, వాహన దారులకు నంబూరు రామారావు సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు.. ఎండాకాలంలో మజ్జిగ త్రాగటం వల్ల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ఎండ తీవ్రతను చాలా వరకు తగ్గిస్తుంది అని వడదెబ్బ తగలకుండా కాపాడుకోవచ్చు అని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నంబూరు రామారావు, మిల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు ,తాడికొండ రాము, కొమిరిశెట్టి శ్రీధర్, నంబూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొనినారు.



### అక్రమంగా తరలిస్తున్న
## రేషన్ బియ్యం పట్టివేత

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మధిర రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఇందులో భాగంగా రెండు బొలెరో వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే కృష్ణాజిల్లా ఒక ప్రాంతం నుండి వయా మాటూరు మీదుగా వేరొక ప్రాంతం కృష్ణా జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 45 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మధిర రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రెండు బొలెరో వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన నాయకులు



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)** – రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా అశ్వాపురం మండల నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. అనంతరం ఏర్పాటుచేసి కాంగ్రెస్ పార్టీ జన జాతర భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్న బహిరంగ సభను బలపరిచేందుకు, పోరిక బలరాం నాయక్ కూ మద్దతు తెలిపేందుకు అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా బస్సులో మహబూబాబాద్ జన జాతర భారీ బహిరంగ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పార్లమెంట్ మహబూబాబాద్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించడమే లక్ష్యమని అన్నారు.

## రాజ్యాంగానికి అందరికి కట్టుబడి ఉండాలి

**– ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి:**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర హైకోర్టు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో న్యాయ చైతన్య సదస్సును కార్యక్రమాన్నిశుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవర పల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన కొన్ని ముఖ్యమైన చట్టాలను వివరించారు. అందులో ముఖ్యంగా రాజ్యాంగంలో పోలీసులు మహిళల పట్ల ఎలా వ్యవహరించాలో వివరించారు. అందులో భాగంగా సూర్యాస్తమం తర్వాత మహిళ పోలీసు అధికారి హాజరు కాకపోతే మగవారితో కలిసి లేని స్త్రీని ఆమె కారు నుండి దిగమని పోలీసులు అడగలేరు. అదేవిధంగా అత్యవసరమైతే తప్ప మహిళలను సాయంత్రం 6 గంటల తర్వాత , ఉదయం 6 గంటల లోపు అరెస్టు చేయలేరు. ఒక మహిళను ఒక మహిళ అధికారి మాత్రమే అరెస్టు చేయవచ్చు (సాధ్యమయ్యేంతవరకు) పోలీసు అధికారి స్త్రీని శారీరకంగా తాకకూడదు ఒక మహిళ అధికారి లేనప్పుడు ఆమెను అరెస్టు చేయవలసి వచ్చినప్పటికీ విచారణ కోసం ఒక మహిళను పోలీస్ స్టేషన్ కు పిలువలేరు. పోలీస్ అధికారి ఆమె ఇంటికి మహిళ అధికారులతో సాధ్యమైనంతవరకు వెళ్లాలి పోలీస్ విచారణ సమయంలో ఒక న్యాయవాది మీతో ఉండవచ్చును. అనే సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి , ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు పైలా జయప్రకాష్, మారే మురళీకృష్ణ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో హుషారుగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**– అలరించిన చిన్నారుల, తల్లితండ్రుల నృత్యాలు.**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– స్థానిక నెహ్రూనగర్ లోని నారాయణ పాఠశాలలో ఈ కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే(స్నాతకోత్సవ) వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహా రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల ఖమ్మం జోన్ ఏజిఎం సంగా వేణుగోపాల్, ఈ కిడ్స్ ఆర్ అండ్ డి హెడ్ వి. సంగీత, ఖమ్మం ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ లు హాజరైయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంబించారు, చిన్నారుల హుషారుగా తమ అద్భుత నృత్య ప్రదర్శనలతో ఆహుతులను విశేషంగా అలరించారు. నృత్య ప్రదర్శనల అనంతరం ఈ కిడ్స్ నుండి ఈ చాంప్స్ కు వెళుతున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పొందేటప్పుడు ధరించే ప్రత్యేక దుస్తులను చిన్నారులకు ధరింపచేసి మెడల్స్ తో సన్మానించి , గ్రాడ్యుయేషన్ పట్టాలను అతిధుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సంగా వేణుగోపాల్ మాట్లాడుతూ చిన్నారులు విత్తనం లాంటివారని తల్లితండ్రులు నారాయణ పాఠశాల అనే భూమిలో నాటారని , ఎంత పెద్ద చెట్టు అయినా వేరు ముఖ్యమని వారి పునాదులు నారాయణ పాఠశాల వాతవరణంలో ఉండడం వలన చిన్నారుల మెదడు నిండా అక్షర జ్ఞానంతో పాటు దయ, జాలి, మంచి,చేడు, ప్రేమ,జాలి నేర్పమని, ఫౌండేషన్ బలంగా వున్నప్పుడే అనుకున్న లక్ష్యాలు చేరుకుంటారని,



మెచ్చుకుంటూ , ఇంటికి పాఠశాలకు తేడా లేకుండా చూస్తూ వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేవిధంగా తమ ఉపాధ్యాయ బృందం నిరంతరం అంకుఠిత దీక్షతో పర్యవేక్షిస్తుందని ఈ కిడ్స్ టీచర్లను అలాగే అన్నివేళలా సహకరిస్తున్న పాల్వంచ బ్రాంచ్ తల్లితండ్రులను అభినందించారు. ఖమ్మం ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ 2023–24 అకడమిక్ రిపోర్ట్ సమర్పించారు. ఈ కారక్రమం లో



విద్యార్థులకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమైందని, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కిడ్స్ ఆర్ అండ్ డి హెడ్ వి. సంగీత మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని , తమ కరిక్యులంలో ప్రతి ఒక్క పర్వదినాన్ని నిర్వహించి వాటిలో విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొనేలా పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ఎంత క్రమ శిక్షణతో వుంటారో వారి భవిష్యత్తు అంత అందంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహా రావు మాట్లాడుతూ అద్భుత ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులను భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు , విద్యార్థుల ఆడి పాడి కేరింతలతో అందరిని విశేషంగా అలరించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పూరేటి నరసింహా రావు, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ఏం. పద్మ, ఏఓ శ్రీనివాస్ , టెక్నో అకాడమిక్ డీన్ డి. రామకృష్ణ, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత, శ్రావణి , అనూష, భవాని , మల్లేష్, సుజిత్ , శ్వేత, ధనలక్ష్మి, అనూష, అంజనీకుమార్, కళ్యాణి, నాగూర్ బీ , ఉషారాణి , స్వప్న, శ్రీలత, జరీనా, జాహ్నవి, కిరణ్మయి, సరితా, రేణుక ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఆదర్శ పాఠశాలకు ఎంపిక చేసిన వాటిల్లో త్వరగా పనులు ప్రారంభించి మే 13 నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలో అదనపు కలెక్టర్ పర్యటించి పలు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న పార్లమెంటు ఎన్నికలు నిర్వహించబడుతున్నాయని, ఓటర్ లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ఎంపికైన ఆదర్శ పాఠశాలల్లో పోలింగ్ తేదీ నాటికి పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొప్పుల మధుసూదన్ రావు, బిఎల్వోలు, తదితరులు ఉన్నారు.

## ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రతీ గ్రామపంచాయితీలో వేసవి కాలం సమయంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్,ఏ ఓ సంతనకుమార్, యూ డి సి పద్మావతి,జిల్లా మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్,ఎస్కె ఖదీర్, ఎంపీటీసీలు,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు రేటు పెంచండి- సిపిఎం

ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్) –తుని కాకు రేటు పెంచాలని, పట్టణంలో ఉపాధి కల్పించాలని నీటి ఎద్దడిని నివారించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరి భవన్లో కూకట్ల శంకర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ ఇల్లందు మండల కమిటీ సమావేశము లో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. మండల పరిధి లో ఉన్న సున్నం రాజయ్య నగర్, దేవులపల్లి యాకయ్య నగర్లలోని గుడిసె వాసులకు తాగునీరు ఏర్పాటు చేయడంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు అలసత్వం ఉన్నదని వారికి తక్షణం త్రాగు నీరు అందించే ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. గిరిజన నియోజక వర్గానికి చెందిన ప్రజలకు తునికాకు రెండో పంటగా ఆదాయం వస్తుందని, ఆకు సేకరణ ఏర్పాట్లు అటవీ అధికారులు చూడాలని కట్ట రేటును రూపాయన్నర కు పెంచాలని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న తునికాకు బొనస్ వెంటనే చెల్లించాలని, మున్సిపాలిటీ పరిదిలో ఉన్న పేద వారందరికీ పట్టణం లో ఉపాది పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ ,ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు,శంకర్, షేక్ ఖాదర్, సర్వన్ కుమార్, మునిగంటి లక్ష్మి,వెంకట సంధ్యా రాణి, పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ 16 రోజుల పండుగ ఉత్సవం.





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి “పదహారురోజుల పండుగ సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) ఈ నెల ఏప్రియల్ 04న జరిగిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం ముగింపులో భాగంగా ఉదయం 9:30 ని1 స్వామివారి కళ్యాణం పదహారు రోజుల పండుగ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు తోలేటి నగేష్ శర్మ, అర్చకులు ఆరుట్ల ఫనీరాజాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో స్వామికి ప్రత్యేకంగా పుష్పా యాగం విశిష్ట, పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 3000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణా చార్యులు, ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము, గౌరవాధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరరావు , సమన్వయకర్త వూకె భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, కోశాధికారి, తాటికొండ శ్రీలత, ఉపాధ్యక్షులు పిట్టా లక్ష్మిరెడ్డి, బండి నారాయణ, సలహా మండలి సభ్యులు కంతాల వెంకటేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఒంటెద్దు నర్సిరెడ్డి, గడ్డం వెంకట సుబ్బయ్య, గడ్డం వెంకటనారాయణ, కార్యవర్గ సభ్యులు నల్లి సురేష్, చనుమోలు శ్రీనివాసరావు, కూడలి సంఘమిత్ర, సలహా మండలి సభ్యులు భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా చేపట్టాలి

**–పార్లమెంటు పోలింగ్ కేంద్రాల ఉన్నచోట పనులు త్వరగా పూర్తి చేయాలి**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన పాఠశాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పాల్వంచ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి కోరారు. పాల్వంచలోని బొల్లోరుగూడెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల (మండలంలోని 49 పాఠశాలలు) ప్రధానోపాధ్యాయులు, ఐకెపి వి వోలు, అసిస్టెంట్ ఇంజనీర్లు తో జరిగిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రధానంగా ఆయా పాఠశాలలో తరగతి గదుల మైనర్,మేజర్ పరమతులు, అలాగే కరెంటు సదుపాయం, విద్యార్థులకు సాగునీ తాగునీటి వసతి, టాయిలెట్ల కల్పనకు నిధులు మంజూరు చేసేయడం జరిగిందని తెలిపారు. మంజూరైన నిధులను ఆయా పాఠశాల పరిధిలో ఐకెపి కి చెందిన వివో లు ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు సహకారంతో పాఠశాలల్లో చక్కగా తీర్చిదిచ్చుకోవాలన్నారు. అలాగే త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలకు గాను పోలి కేంద్రాలు ఉన్న పాఠశాలలో ఈ పనులను సత్వరమే ఎన్నికల నాటికి పూర్తి చేసి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ శ్రీరామ్మూర్తి ఏ పిఎం రాంబాబు అమ్మ ఆదర్శ పాఠశాల ఏఈలు సరస్వతి యశస్విని ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చేస్తాం

**–కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి**



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)– వార్డు ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చేస్తామని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీపరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం లో కొత్త బోర్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశానుసారం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి సూచనల మేరకు బోరు వేసినట్లు తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా బోరు వేయడానికి స్థానిక ఎమ్మెల్యే రూ 2 లక్షలు మంజూరు చేయించినందుకు వార్డు ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, వార్డుపెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రేగా పరామర్శ

బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – మండలపరిధిలోని సారపాకకు చెందిన ఉప్పెర్ల అన్నారావు కుమారుడు ఉప్పెర్ల శ్రీనివాస్ ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శుక్రవారం ఆయన నివాసానికి వచ్చి శ్రీనివాస్ ప్రవీణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాసరావు, బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ, ఎస్సీ సెల్ పట్టణ కార్యదర్శి పంగి సురేష్ తదితరులు ఉన్నారు.



# ప్రమాదవ శాత్తు 25 ఎకరాల మొక్కజొన్న చేను దగ్ధం





గుండాల, సూర్య (మేజర్ న్యూస్) గుండాల మండలంలోని పోతిరెడ్డిగూడెంలో రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించి చేతికందిన సుమారు 25 ఎకరాల మొక్కజొన్న చేనులు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం జరిగింది. పోతిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఊకే చిన్న పగడయ్య, జోగా సారయ్య, జోగా రవీందర్, పెండేకట్ల పెంటయ్య,ఊకే నరసయ్య, ఈసం పాపమ్మ, వాగబోయిన మోహన్ రావు మొక్కజొన్న చేనులు అగ్నికి దగ్ధమయ్యాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. ప్రమాదవశాత్తు పంట నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జడ్పిటిసి వాగబోయిన రామక్క, ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# వివాహ వేడుకలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ )–మండలపరిధిలోని మొద్దులగుడెం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త మాగంటి మల్లేష్ కుమార్తె వివాహ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జామియా మిల్లియా అధ్వర్యంలో సివిల్స్ కు ఉచిత శిక్షణ

**– మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – 2025 లో జరగనున్న సివిల్స్ పరీక్షలకు హాజరు కానున్న మైనారిటీ యస్సీ, యస్టీ, మహిళా అభ్యర్థులకు జామియా మిల్లియా సెంట్రల్ యూనివర్సిటీ, న్యూఢిల్లీ వారు అందిస్తున్న ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణను పొందేందుకుగాను యూనివర్సిటీ వారు ఈ యేడాది జూన్ 29న హైదరాబాద్ లో నిర్వహించే ప్రవేశ పరీక్ష నందు మెరిట్ సాధించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను వెబ్సైట్ లో జూన్ 19 లోపు తమ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు. యూనివర్సిటీ వారు నిర్వహించే ప్రవేశ పరీక్ష లో మెరిట్ సాధించిన వారికి ఉచిత భోజన సౌకర్యాలతో పాటు మెటీరియల్ కూడా ప్రిలిమ్స్, మెయిన్స్ కు అందించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని మైనారిటీ, యస్టీ, యస్సీ మరియు అన్ని వర్గాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఇతర పూర్తి వివరాలకు 8520860785 నంబరుకు సంప్రదించాలని కోరారు.

# బిఆర్ఎస్ హయాంలోనే ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి

## – పార్టీ ఎంపీ అభ్యర్థి కవిత గెలుపు తథ్యం





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ ఎవరు చేయని అభివృద్ధి కార్యక్రమాలను మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ నాయకత్వంలో జరిగాయని, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ టికెట్ పై పోటీ చేస్తున్న కవిత గెలుపు తధ్యమని ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు పివి కృష్ణారావు, ఎస్.కె అబ్దుల్ నబి, పట్టణ ప్రధాన కార్యదర్శి కుమారి భవాని లు పేర్కొన్నారు. మాజి ఎమ్మెల్యే హరిప్రియ ఆధ్వర్యంలో విశ్లేషకులకు అందని విధంగా రూ 1800 కోట్లను నియోజకవర్గ అభివృద్ధికి తీసుకొచ్చి అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. ఇల్లందు చరిత్రలో ఎప్పటికీ ప్రజలు గుర్తుంచుకునే విధంగా ఇల్లందు బస్ డిపో, వంద పడకల ప్రభుత్వ వైద్యశాల రూ 37న్నర కోట్ల తో, కరెంట్ ఆఫీస్ సెంటర్ నుండి లలితాపురం వరకు రూ 10 కోట్ల తో సెంట్రల్ లైటింగ్ రోడ్డు డైవర్షన్ పనులు, అలాగే ఐటిఐ ని కూడా మంజూరు చేయించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇల్లందు ప్రాంతానికి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల అందించిన ఘనత బి ఆర్ఎస్ పార్టీకి దక్కిందనీ, పంట పొలాలకు నీరు అందే విధంగా మిషన్ భగీరథ ద్వారా పూడికలు తీయించి చెరువులు కళకళలాడే విధంగా చేయడం జరిగిందన్నారు. పట్టణంలో సెంటర్ లైటింగ్, డివైడర్స్ కరెంట్ ఆఫీస్ సెంటర్ నుండి జిఎం కార్యాలయం వెళ్లే దారి మూలమలుపు వరకు అద్భుతంగా ఏర్పాటు చేయడం జరిగిందనీ, బుగ్గ వాగు పక్షాళన, మెయిన్ రోడ్ లో సైడ్ డ్రైనేజీలు, వార్డులలో గల్లీ గల్లీ కి సిమెంట్ రోడ్లు, ఇంటింటికి భగీరథ నీళ్లు, 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కెసిఆర్ కిట్టు, అలాగే రైతులకు అవసరమైన 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు బంధు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, రైతులకు లక్ష రూపాయల లోన్ మాఫీ, అలాగే దళిత కులాల వారికి దళిత బంధు పది లక్షల రూపాయలు, బీసీ కులాల వారికి లక్ష రూపాయలు వ్యాపార నిమిత్తం బీసీ బందు, మైనార్టీ వారికి వ్యాపార నిమిత్తం లక్ష రూపాయల మైనార్టీ బందు, చిరు వ్యాపారులకు కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూరగాయల వ్యాపారస్తులకు పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, జెకె కాలనీలో డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు, సిఆర్ క్లబ్ పక్కన మినీ స్టేడియం ఏర్పాటు, అంబేద్కర్ భవన్, బంజారా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందనీ, అంతేకాకుండా ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బి ఆర్ఎస్ పార్టీ ముందంజలో ఉందనీ అన్నారు.

# ఐటీసీ యూనిట్ హెడ్ ను కలిసిన రోటరీక్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ బూసిరెడ్డి



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – మండలపరిధిలోని సారపాకలో ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మను రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి శాలువాతో సత్కరించి అనంతరం శ్రీసీతారాముల జ్ఞాపికను అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ నేతృత్వంలో కర్మాగారం మరింత అభివృద్ధి చెందాలని, మరింతగా విస్తరించాలని, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.

# దండాలమ్మా.. అంకమ్మ తల్లి...

## –ప్రారంభమైన అంకమ్మ తల్లి తిరునాళ్ల..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).** మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ అంకమ్మ తల్లి, మహాలక్ష్మమ్మ, , గోపయ్య తిరుపతమ్మ, తిరునాళ్ల జాతర ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శివాలయం పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా మొదలైంది. ఐదు రోజులపాటు పండగలా జరిగే తిరునాళ్లకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం అర్ధరాత్రి అమ్మవారికి బండారు పళ్లెంతో తిరుణాల మొదలైంది. శుక్రవారం నాడు ఉదయం మైలపట్నం, కొలబియ్యం, రాత్రి పుట్ట బంగారం, కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారిని ఆలయ అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తిరునాళ్లకు విచ్చేసే వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఏర్పాట్లు చేయాలని, 23వ తేదీ జరిగే అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం, బదిగొర్రె, గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించి ఆలయ కమిటీకి పలు సలహాలు సూచనలు చేశారు.





# ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించండి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ పిలుపులో భాగంగా శుక్రవారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలపై జోగనాగరాజు అధ్యక్షతన జరిగిన గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు గుగులోతు రామచంద్రు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లులు మాట్లాడారు. మతోన్మాద మోడీ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సరైన బడ్జెట్ కేటాయించకుండా తీసేయాలని చూస్తుందనీ మొబైల్ కొలతలతో సరైన కూలి పడటం లేదని, చేసిన పనికి పైసలు సరిగా రాకపోవడం జరుగుతుందనీ అన్నారు.కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 750రూపాయలు చెల్లించాలనీ, మెట్లకు నెల నెల జీతం ఇవ్వాలనీ, పిల్డ్ అసిస్టెంట్ లను ఏపీవో లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వట్టం రమేష్ ,జోగ పాపయ్య,గడ్డం సారయ్య తదితరులు పాల్గొన్నారు.




# మాదారం రైల్వే సైడింగ్ కార్మికులు మాసలైన్ ఐఎఫ్టియులో చేరిక.




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – కారేపల్లి మండలం మాదారం స్టీల్ ప్లాంట్ రైల్వేసైడింగ్ కార్మికులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఐఎఫ్టియులో భారత కార్మిక సంఘాల సమైక్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య సమక్షంలో చేరారని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదారం డోలమైట్లో కాంట్రాక్టర్ల రాజ్యం నడుస్తుందన్నారు. డోలమైట్ అధికారుల పర్యవక్షణ కొరబడిందని దీని మూలాన కార్మికులకు 26 మాస్టర్ల పనిదినం తోపాటు చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు లివులు లేకుండా కోల్పోయారన్నారు. కేవలం నెలలో 17 రోజులు మాత్రమే పని దినాలను కాంట్రాక్టర్ ఇవ్వడం వలన కార్మికులు పూటగడమే కష్టంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదిమంది కార్మికులు సీఐటీయూ నుండి చేరడం అభినందనీయమని అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే నికార్సైన యూనియన్ ఐఎఫ్టియు అని అన్నారు. సిఐటియు నుండి షేక్ పాష,బాదావత్ వీరు, ఇస్లావత్ హుస్సేన్,షేక్ ఇబ్రహీం,జి లక్ష్మీనారాయణ,బి కళావతి, బి వీరన్న,ఎస్ ప్రసాద్ ఎస్కే, నాగుల్ మీరా,జి.రవికుమార్ లు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కోయల శ్రీనివాస్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద డివిజన్ నాయకులు గూగుల్ తేజ, సింగరేణి రిటైర్డ్ ఐఎఫ్టియు నాయకులు ధారావత్ శక్రుతదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం







ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్ )- మండలపరిధిలోని మంగలిగుట్ట గ్రామంలో శుక్రవారం రోజున శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి 25వ వార్షిక కళ్యాణ మహెూత్సవం కన్నుల పండగగా జరిగింది. ముందుగా ఉదయం 6 గంటలకు స్వామివారి అభిషేకాన్ని ఆ తర్వాత సుదర్శన యాగాన్ని నిర్వహించి అనంతరం స్వామివారి కళ్యాణాన్ని అర్చకులు భార్గవాచార్యులు నేతృత్వంలోఆలయ ధర్మకర్త కేదారేశ్వరరావు సమ్మక్క దంపతులతో పాటు, రేపాక ప్రసాదరావు పద్దం దీపక్ పడిగ ప్రశాంత్ దంపతుల జంటలు పీటలపై కూర్చుని స్వామి వారి కళ్యాణన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, వీర గోపాల్ డాక్టర్ సుధాకర్ రావు, వైసాంబశివరావు, ఎన్ పి నాయుడు, ఎండీ రంజాన్, కుంజా జగన్ మండల వీహపి అధ్యక్షులు డాక్టర్ కె పిఎస్ రాజు గొడ్ల రాజు, పద్దం నరసింహారావు, అచ్చం రాంబాబు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియులో నుండి రాంసింగ్ బహిష్కరణ

**-ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు రాలు జి.అనురాధ.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - యూనియన్ నిధులను స్వాహా చేయడం, పెంకు కార్మికులకు నష్టం చేసేందుకు పాల్పడినందుననే తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతల నుండి,ఐఎఫ్ టియు రాష్ట్ర కమిటీ నుండి బానోతు రాంసింగ్ ను, ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుండి ఆరెల్లీ కృష్ణను బహిష్కరించినట్లు భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ తెలిపారు.శుక్రవారం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని పెంకు ఫ్యాక్టరీలలో కార్మికులతో ఆమె జనరల్ బాడీని నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ కార్మిక వర్గాలు విప్లవకర కార్మిక సంఘాలకు ఆయన ఇప్టులో కార్మికద్రోహులకు, యాజమాన్యం అనుకూలురులకు స్థానం లేదని కార్మిక ప్రయోజనాల కు నష్టం చేసే వారు ఎంత స్థాయిలో ఉన్న ఐఎఫ్టియు క్షమించదని ఆమె స్పష్టం చేశారు.ఐఎఫ్‌టియు గత నాలుగు సంవత్సరాలుగా కార్మికుల నుండి వసూలు చేసిన డబ్బులకు లెక్కలు చూపించాలని,యూనియన్ నిధులను బ్యాంకులో జాయింట్ అకౌంట్ గా వేయాలని పలుసార్లు నిర్ణయం చేసినప్పటికీ రామ్ సింగ్ దాని ని అమలు చేయకుండా అడ్డుకున్నాడని ఆమె తెలిపారు. వేతన ఒప్పందాల సమయంలో కార్మికులను తప్పుదారి పట్టించి యజమానులతో రహస్య ఒప్పందం చేసుకొని తక్కువ ఒప్పందాన్ని చేసేందుకు తద్వారా యజమానుల కు లబ్ధిచేకూర్చేందుకుప్రయత్నించా డని దీనిని తీవ్రంగా మందలించింద ని, అయినప్పటికీ ఆయన వైఖరిని మార్చుకోకుండా 2024లో కూడా యాజమాన్యం అనుకూల వైఖరిని ప్రదర్శించాడని ఆమె తెలిపారు. కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించి ఆయనను సరి చేసేందుకు ఆయన ను సంస్థ నుండి బహిష్కరిస్తున్నట్లు అనురాధ తెలిపారు.అమరుడు ముక్తార్ పాష స్థాపించిన తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ పెంకు కార్మికుల ప్రయోజనాల నెరవేర్చేందుకు హక్కులు,సౌకర్యాలు,మెరుగైన వేతనాలు సాధించేందుకు కార్మికు లందరూ ఐక్యంగా ఉండాలని యాజ మాన్య తొత్తుగా కార్మిక ద్రోహిగా మారిన రాంసింగ్ కుటీల ప్రయత్నా లను తిరస్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ రెండు జిల్లాల్లో పెంకు పరిశ్రమలలో జరిగిన జనరల్ బాడీ కార్యక్రమానికి తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామయ్య అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, శివారపు శ్రీధర్,ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎల్.విశ్వనాథం బయ్యారం ఏరియా ఐఎఫ్‌టియు కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వర రావు,తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శంకర్, అధినారాయన,కోటయ్య,వైబాగుల శ్రీను,పాష,రాజు,సాంబ, లక్ష్మయ్య రాంబాబు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ సమావేశానికి భారీగా తరలిరండి

**- సేవాదళ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్స్**




చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- హైదరాబాద్ ఇందిరా భవన్ లో ఈనెల 20వ తేదీన జరిగే కాంగ్రెస్ సేవాదళ్ సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్స్ పిలుపునిచ్చారు. శుక్రవారం చంద్రుగొండ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ బ్లాక్ స్థాయిలో, మండల స్థాయిలో, బూతు స్థాయిలో, డివిజన్ స్థాయిలో, సేవాదళ్ యొక్క పాత్ర గురించి చర్చించి ప్రజలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ యొక్క ఐదు న్యాయ పత్ర మెనిఫెస్టోను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆరు గ్యారంటీ అమలు విషయమై చర్చించి విస్తృతంగా పని చేయుటకు గడప గడప కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల్ని ప్రజల వద్దకు తీసుకుపోవడానికి సేవాదళ్ కార్యకర్తలు పని చేయుట గురించి చర్చించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్ వెనక ఉన్నటువంటి ఇందిరా భవన్లో ఈ సమావేశం జరుగుతుందన్నారు,ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్నటువంటి సేవాదళ్ నాయకులు మండల అధ్యక్షులు, నాయకులు, అందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు.

# నేను.. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని

**- హెూదాతో పిలవనందుకు అలిగి లేచిపోయిన గోచికొండ శ్రీదేవి**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ గురువారం ఇల్లందు పట్టణంలో మహిళా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల, నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కోరం కనకయ్య లు హాజరయ్యారు. అయితే నాయకుల ప్రసంగాలకు ముందు వేదికపై కి పిలిచే ప్రక్రియలో సభాధ్యక్షుడు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన శ్రీదేవిని పార్టీ హెూదాతో పిలవకుండా కేవలం పేరు పెట్టి మాత్రమే పిలిచారని, అవమానంగా భావించిన ఆమె వేదిక పైకి వెళ్లకుండా అర్ధాంతరంగా సమావేశం నుంచి వెళ్లిపోయారనీ మహిళలు కొందరు చెప్పుకుంటుంటే వినబడింది. అయితే మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న తనను పేరు పెట్టి పిలిచినందుకు అవమానంగా భావించి వేదిక పైకి రాకుండా వెళ్ళిపోయినా అని తెలిపారు. అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుస్మిత దేవ్ జి ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు తనను నియమించినట్లుఆమె తెలిపారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న కు తన నియామక విషయం తెలిసినప్పటికీ, సభాధ్యక్షునికి వివరంగా చెప్పలేకపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నుండి వచ్చిన అపాయింట్మెంట్ ఆర్డర్ ను ఈ సందర్భంగా శ్రీదేవి చూపించారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్ దంపతులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధి శ్రీనివాసకాలనీలోని శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం (గుట్ట) లో శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం జరిగి 16 రోజులు అవుతున్న సందర్భంగా శుక్రవారం 16 రోజుల పండుగ నిర్వహించారు. దేవాలయం పూజారులు తోలేటి నగేష్ శర్మ, ఆరుట్ల ఫణిరాజులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులచే పూజారులు ప్రత్యేక పూజలు జరిపించారు. కొత్వాల ను పట్టు వస్త్రాలు కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఉత్సవాల నిర్వాహకులు ఆరుట్ల లక్ష్మణ్, కందుకూరి రాము, ఊకే భద్రయ్య, మేదరమెట్ల శ్రీనివాస్, సువ్వారపు వెంకటేశ్వరరావు, గండు భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న టీబిజికేఎస్ సర్వ సభ్య సమావేశం

**-పోస్టర్ ఆవిష్కరించైనా నాయకులు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 24వ తేదీన జరిగే గోదావరిఖని లో జరుగబోయే టీబిజికేఎస్ సర్వ సభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని టీబిజికేఎస్, నాయకులు పిలుపునిచ్చారు. దినాయిలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ టీబీజికెఏస్ కార్యాలయంలో గోదావరిఖనిలో జరుగబోయే సర్వ సభ్య సమావేశం కొరకు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీబిజికేఎస్ నాయకులు కాపుకృష్ణ, కుసన విరభద్రం, శ్రీను,జైపాల్, కిరణ్ ,విజయ్, గణేష్, వెంకటేశ్వర్లు సూర్యనారాయణ , శివ, శ్రీనివాస్ తధితులు పాల్గొన్నారు.

# నూరు శాతం ఫలితాలు సాధించిన టి.ఎల్. పేట విద్యార్థులు

## -గురుకుల ప్రవేశ ఫలితాల్లో రికార్డు

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**






ఏన్కూరు మండలం తూతక లింగన్నపేట గ్రామానికి చెందిన విద్యార్థులు గురుకుల విద్యాలయాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో తమ ప్రతిభ కనబరిచారు. 12 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా, 12 మందికి గురుకుల విద్యాలయాలలో సీట్లు సాధించారు. ఏన్కూరు, వైరా, రెబ్బవరం, బూర్గంపహాడ్ తదితర గురుకుల విద్యాలయాలలో సీట్లు సాధించారు. వీరంతా టి.ఎల్ పేటలోని జుజ్జూరి కృష్ణమాచారి దగ్గర శిక్షణ పొందారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ గ్రామానికి చెందిన విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధిస్తూ జిల్లాలోనే మంచి గుర్తింపు తీసుకొచ్చారు. గత ఏడాది 22 మంది విద్యార్థులకు, 21 మంది సీట్లు సాధించిన సంగతి తెలిసిందే సీట్లు సాధించిన విద్యార్థులను ట్యూషన్ మాస్టర్ కృష్ణమాచారని గ్రామస్తులు అభినందించారు.

# నేడు పలు సబ్ స్టేషన్స్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలోని కొత్తూరు ఫీడర్ నందు మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ టూ ఏడీఈ రమేష్ తెలిపారు. నిలిపివేయు ఏరియాలు కొత్తగూడెం,దంసలా పురం లకు వర్తించునని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**గాంధీ చౌక్ ఫీడర్ నందు....**

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సబ్ స్టేషన్ లో విద్యుత్ లైన్ల రిపేర్ కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్ ఏఈ మౌనిక తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ఏరియాలు తహసీల్దార్ ఆఫీస్ రోడ్డు,సాయిరాం థియేటర్ రోడ్డు,మోతె నగర్,బొక్కల గడ్డ,పంపింగ్ వెల్ రోడ్డు,పెద్దమ్మ తల్లి గుడి,గాంధీ చౌక్,పీఎస్ ఆర్ రోడ్డు,సుందర్ మ్యాక్స్ రోడ్డు,కన్యకా పరమేశ్వరి రోడ్డు,జహీర్పురా తండా,వెంకటలక్ష్మి టాకీస్ రోడ్డు,గాంధీ నగర్,సుందరయ్య నగర్,పత్తి మార్కెట్ రోడ్డు,జహీర్ పుర,బోస్ బొమ్మ సెంటర్,మంచి కంటి నగర్ రోడ్డు 2 లకు వర్తించునని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**రఘునాథ పాలెం సబ్ స్టేషన్ పరిధిలో...**

సబ్ స్టేషన్ మెయింటెన్స్ కారణంగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఇందిరా తెలిపారు. కేసీఆర్ కాలనీ,కేటీఆర్ కాలనీ,కోయచలక,రేగుల చలక,ప్రగతి ప్రయిడ్,రఘునాథ పాలెం పై కాలనీ,దారేడు,శి వాయిగూడెం, పువ్వాడ ఉదయ్ నగర్ లకు వర్తించునని ఇందిరా చెప్పారు

**ఇల్లందు క్రాస్ రోడ్డు సబ్ స్టేషన్ పరిధిలో....**

సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ త్రీ ఆపరేషన్ ఏఏఈ బి.తావుర్య తెలిపారు.బైపాస్ రోడ్డు,వేణుగోపాల్ నగర్,యూపీహెచ్ కాలనీ,బ్యాంకు కాలనీ,ఎన్టీఆర్ సర్కిల్,వీడివోస్ కాలనీ,కవిరాజ్ నగర్,విజయ్ నగర్ కాలనీ,గట్టయ్య సెంటర్,ప్రశాంతి నగర్,వైరా రోడ్డు,జడ్పి,కోర్టు ఏరియా,జమ్మి బండ, సీక్వెల్ రోడ్డు లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తావుర్య తెలిపారు.ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

**గుబ్బగుర్తి సబ్ స్టేషన్ పరిధిలో....**

సబ్ స్టేషన్ లైన్ల మరమ్మతు,మెయిన్ టెనెన్స్ కారణంగా ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొనిజర్ల ఏఈ ఎస్.స్వాతి తెలిపారు.గుబ్బగుర్తి,లక్ష్మీ పురం,సింగరాయ పాలెం,సిద్దిఖ్ నగర్,తీగల బంజారా,సాల బంజారా,విక్రమ్ నగర్,క్రాంతి నగర్,జంపాల నగర్,రామ చంద్ర పురం,అంజనా పురం,ఉప్పల చలక, శ్రీనివాస నగర్,గద్దల గూడెం,ఎల్లన్న నగర్, విలేజ్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ చెప్పారు.

# పల్లెలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోండి

## -అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులు ముగింపు నాటికి పూర్తి చేయాలని అడిషనల్ జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థల) సత్యప్రసాద్ ఆదేశించారు.శుక్రవారం నేలకొండపల్లి మండల పరిషత్ అధికారులు, విద్యాశాఖ, పంచాయతీ, ఐకేపీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .మండలం లోని పలు విషయాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాలలో పాఠశాలల ముగింపు నాటికి పనులు శర వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.పల్లెలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితులలో అవసరమైతే మంచినీటి వనరులను అద్దెకు తీసుకోవాలని ఆదేశించారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను గురించాలని అన్నారు.ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపీడీవో.ఎం.ఎర్రయ్య,మండల పంచాయతీ అధికారి సిహెచ్.శివ, మండల విద్యాశాఖ అధికారి.బి.రాములు, ఐకెపి ఏపిఎం.అశోక రాణి పాల్గొన్నారు.

# బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## -కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి నామినేషన్ ఫీజు అందజేసిన అడ్వకేట్ విఠల్



**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని విజయం ఖాయం అయిందని ప్రముఖ అడ్వకేట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడేపూడి విఠల్ రావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ శుక్రవారం మహబూబాబాద్ లో నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఆ నామినేషన్ ఫీజును బోడేపూడి విఠల్ రావు శుక్రవారం బలరాం నాయక్ దంపతులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ బలరాం నాయక్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో అఖండ విజయం సాధించాలని కోరుతూ ఆయన నామినేషన్ ఫీజు 12,500 అందజేశారు. సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయిపోయిందని ఆ పార్టీ ఈ పార్లమెంటు ఎన్నికల్లో నామరూపాలు లేకుండా పోతుందని వెల్లడించారు. మతోన్మాద బిజెపికి కూడా ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నేతలు కృష్ణారెడ్డి, హనుమంతరావు, రామచందర్, బత్తుల వీరబాబు ఉన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన

## -ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జీ -తుంబూరు దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన వివాహా వేడుకలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి హజరయ్యారు.నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ మైశా శంకర్ ,వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ,గరిడేపల్లి రామారావు, కొడాలి గోవింద్రావు, యర్రబోయిన నర్సయ్య, తేజావత్ శివాజీ, కడియాల నరేష్,రేలా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపై దాడి కుట్రదారులను వెంటనే అరెస్ట్ చేయాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు దాడి చేసేందుకు చేసిన కుట్రదారులను వెంటనే అరెస్ట్ చేయాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....మంత్రి తుమ్మల పై దాడి చేయాలని కుట్ర పన్నిన వాళ్లెవరో త్వరగా విచారించి ఆ కుట్రదారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.తుమ్మల రాజకీయ జీవితం లో ఒకరికి హాని చేయటం తెలియని వ్యక్తి పై దాడి చేసేందుకు పథకం పన్నటం చాలా దుర్మార్గం అన్నారు.నేలకొండపల్లి మండలం లోని మామిడితోట బాగోతం బయటపెట్టాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ లో పాత్రధారులు. సూత్రధారులు అందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేసామని హెచ్చరించారు.

# తుమ్మల కోసం మానవ బాంబులు అవుతాం - సీతారామారావు

### - తుమ్మల వ్యక్తి కాదు ఒక శక్తి, - తుమ్మలపై కుట్రకు తీవ్ర ఖండన
### - దోషులను శిక్షించాలి సీఎంకు వినతి
### - పత్రికా సమావేశంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ కమిటీ





**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్:-**



తుమ్మలకు హానీ చేయాలని చూస్తే సహించేది లేదని ప్రతి ఒక్కరం మానవ బాంబులుగా మారేందుకు సిద్ధంగా ఉన్నామని సోమరాజు సీతారామారావు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావుపై దాడికి కుట్ర ప్రయత్నం జరిందని ఈ సందర్భంగా పెనుబల్లి మండల కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు మాట్లాడుతూ.. రాజకీయంగా తుమ్మలను ఎదుర్కొనే దమ్ము లేక తుమ్మలను అంతమోదించే కుట్రలు పన్నాగాలు పన్నారని వాటికీ భయపడేది లేదని అన్నారు. తుమ్మలపై కుట్ర హెయమైన ఆటవిక చర్యగా అభివర్ణించారు. నిస్వార్థ రాజకీయాలు చేసే తుమ్మల తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన నిస్వార్థ రాజకీయ నేత తుమ్మల నాగేశ్వరరావు అని కొనియాడారు. తుమ్మలపై హత్యయత్నానికి కుట్ర పన్నిన వాళ్లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. న్యాయం ధర్మాన్ని నమ్మినవారికి దేవుడు, ప్రజలుఅండగా ఉంటాడని గత ఎన్నికలే నిదర్శనమని అన్నారు. తుమ్మల రాజకీయ జీవితంలో ఎవ్వరికీ హాని తలపట్టలేదని అజాతశత్రువు తుమ్మల నాగేశ్వరావు అని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు అంటే ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని అన్నారు. రెండు రాష్ట్రాల్లో తుమ్మలకు అభిమానులు ఉన్నారని వారందరూ కన్ను తెరిస్తే భస్మమై పోతారని హెచ్చరించారు. తుమ్మలపై కుట్ర జరిగిందని వార్తలు తెలియగానే మేమెంతో మనస్థాపన చేద్దామని ఇటువంటి దుశ్చర్యలకు పాడిపరే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనపై లోతుగా విచారణ జరిపించి దోషులను గుర్తించి వారికి శిక్ష పడేలా చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, మాలోతు రాధాకృష్ణ, మేకతోటి కాంతయ్య, పంది వెంకటేశ్వరరావు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలను ఎదుర్కొనే దమ్ము లేక కుట్రలకు పాల్పడ్డారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడిని పరామర్శ



**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ జన ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడుని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల గుండాలకృష్ణ, పీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పరామర్శించారు. పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామానికి చెందిన రామిశెట్టి మనోహర్ నాయుడు గత నెల రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. ఇటీవల వైద్యులు బ్రెయిన్ ఆపరేషన్ ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో ఆసుపత్రిలోని మనోహర్ నాయుడుని గుండాల కృష్ణ, కూరాకుల నాగభూషణం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీకి కట్టుబడి పార్టీ కోసం పనిచేసే నిబద్ధత కలిగిన వ్యక్తి అని త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

## పల్లా సుశీల జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు దుస్తులు పంపిణీ





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ కుమార్ తల్లి పల్లా సుశీల ( కీర్తిశేషులు పల్లా జాన్ రాములు భర్త ) జ్ఞాపకార్థం నిరుపేద అనాధ పిల్లలకు కొత్త బట్టలు, కొత్త చెప్పులు చాక్లెట్స్, బిస్కెట్స్ పంపిణీ చేసి మరోసారి పల్లా కిరణ్ మానవత్వాన్ని చాటుకున్నారు స్థానిక ఖమ్మం నగరంలో పల్లా కిరణ్ స్వగృహం (ఎస్పి ఆఫీస్ రోడ్డు) లో ఇటీవలే మరణించిన ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ తల్లి పల్లా సుశీల పెద్దకర్మ సందర్భంగా పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిరుపేద అనాధ బాలబాలికలకు (సుమారు 100 మంది) వేసవికాలంలో చెప్పులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని పిల్లలకు కొత్త చెప్పులు, కొత్త బట్టలు బిస్కెట్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

## మంత్రి తుమ్మల పై జరిగిన కుట్రను ఖండించిన పసుమర్తి

### -కుట్ర దారులను అరెస్ట్ చేయాలి.. మండల కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(ఏప్రిల్19):**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై జరిగిన కుట్ర ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బయటపడగా, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపిన ఈ కుట్ర వ్యవహారం తుమ్మల అభిమానులు దిగ్భ్రాంతికి గురిచేసింది. కల్లూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు పసుమర్తి చందర్ రావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పసుమర్తి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత ,మచ్చలేని నాయకుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై అసెంబ్లీ ఎన్నికల సమయంలో దాడికి పథకం రచించారని తాజాగా వెలుగులోకి వచ్చిన విషయాలపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ సమయంలో పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆ కుట్ర భగ్నమైందని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలను తీవ్రంగా ఖండించారు.రాజకీయ జీవితంలో ఒకరికి హాని చేయటం తెలియని వ్యక్తి, అలాంటి వ్యక్తిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ఎంత దుర్మార్గమని అన్నారు.జిల్లా అభివృద్ధి ప్రధాత పై కుట్ర పన్నటం దుర్మార్గమైన చర్య అని ఈ కుట్ర లో ఉన్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.నేలకొండపల్లి మామిడి తోట బాగోతం బయటపెట్టాలని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో ఉన్న అందరిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్ చౌదరి,బంకా బాబు,కాశీమల్ల పురుషోత్తం, యాకూబుఅలీ,బైర్ల కాంతారావు, ఉబ్బన గోపాల్ స్వామి,నల్లగట్ల కిషోర్, ఉస్మాన్, మేకల సాంబశివరావు, ఏనుముల రాము, కనకపూడి జయరాజు, కుంచాల గురవయ్య, పొన్నూరు వెంకటేశ్వరావు తరితరులు పాల్గొన్నారు.

---

## మానవత్వం చాటుకున్న స్వాగత్ ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాని







**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (19) :**

పట్టణంలో చండ్రు పట్ల రోడ్డులో సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ విజయకుమార్ లు ఆదేశాలమేరకు,శుక్రవారం మంచి త్రాగు నీరు మజ్జిగ పట్టణంలో గల ప్రముఖ స్వాగత్ ఫ్యామిలీ రెస్టారెంట్ యజమానులు మానవతా దృక్పథముతో, రోజు రోజుకు పెరుగుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల బాటసారులు, ప్రయాణికులు, ప్రజలందరూ, అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కల్లూరు మట్టా యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ప్రతి రోజు త్రాగు నీరు ,మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. అందులో భాగంగా,స్వాగత్ రెస్టారెంట్ వారు సయ్యద్ ఆసీఫ్, అడపాల వీరబాబు , త్రాగు నీరు,మజ్జిగ ను వారికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వారికి మట్టా యూత్ సభ్యులు తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు,అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు ఎస్ డి ఉస్మాన్, యాసా శ్రీకాంత్ ,ఎనుముల రాము ,దామాల సురేష్ ,కాంగ్రెస్ సాంబ, పొన్నూరు వెంకటేశ్వరరావు, ఎస్ డి రహమత్ , పసుపులేటి శ్రీనివాసరావు,తోట సుబ్బారావు ,బొల్లం ఉపేంద్ర గౌడ్ ,బొడ్డు తిరుపతిరావు గౌడ్, తండు రాములు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం కావాలి

## - కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టండి, - నేనున్నా భయం వద్దు
## -కార్యకర్తలకు అండగా ఉంటా, -తెలంగాణా ప్రయోజనాల కోసం గొంతెత్తి పోరాడుతా
## -నామ గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది : పువ్వాడ, -నామ అద్భుతమైన మెజార్టీతో గెలుస్తారు : పువ్వాడ
## -మార్పును అందిపుచ్చుకోవాలి : తాతా మధు, -నామ అజాత శత్రువు
## -ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు









ఖమ్మం, ఏప్రిల్ 19 :సూర్య మేజర్ న్యూస్

అధికారంలో లేమని అధైర్యపడొద్దు...నేను ఎవరికీ భయపడను.. నన్ను మంచి మెజార్టీతో గెలిపించండి...మీకు అన్ని విధాలా అండగా ఉంటా..ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యలయంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ పంపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు .గతం లో మంచి మెజార్టీతో గెలిపించారని, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి వుందని ప్రజలు గ్రహించారని, కసితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి, అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీ గా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం, ప్రాజెక్టులు, నిధులు, హక్కులు,రైతులు, బడుగు, బలహీన వర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు.అడ్డగోలుగా కృష్ణా నదీ నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని, నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా నామ , పువ్వాడకు కేక్ తినిపించి, జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సన్మానించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామ గెలుపు చరిత్రాత్మక%శీ% అవుతుందని అన్నారు.నామ గెలుపు బీఆర్ఎస్ శిఖ లో మరో కల్కితరాయిగా మిగిలిపో తుందని అన్నారు. ప్రతి సారి నామకు ఖమ్మం నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీనే వస్తుందని, ఈసారి కూడా గతాన్ని మించిన అద్భుతమైన మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని తెలిపారు. పోరాట పటిమతో పని చేసి, నామను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి పని చేసే వారికి భవిష్యత్ లో తప్పనిసరిగా అవకాశాలుంటాయని చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసం నేపథ్యంలో ప్రజల్లో వచ్చిన మార్పు ను అందిపుచ్చుకుని విజయం వైపు పయనించాలని అన్నారు .ప్రజలతో మమేకమై నామ గెలుపునకు కష్ట పడి పని చేయాలన్నారు. నామ అజాత శత్రువు అని అన్నారు. జిల్లాలో ని జాతీయ రహదారుల వెనుక నామ ఉన్నారని చెప్పారు. రైతుకు బాసటగా నిలిచి, కేంద్రం పై పోరాడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా పోరాడారని తెలిపారు. మనం గెలవాలంటే నిత్యం ప్రజల్లోనే ఉండాలని , అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం తో సహా 8 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నట్లు సర్వేలు వెల్లడించాయని మధు చెప్పారు.ఈ సందర్భంగా నామను, పువ్వాడ అజయ్ కుమార్ ను సన్మానించారు.ఇంకా ఈ సమావేశంలో మేయర్ నీరజ, కూరాకుల నాగభూషణం,తాళ్లూరి జీవన్, బచ్చు విజయ కుమార్, వీరూ నాయక్, మెంతుల శ్రీశైలం, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మక్బూల్, కర్నాటి కృష్ణ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , నాయకులు, రఘునాధపాలెం









మండల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 న ఐఎన్‌టియుసి మహాసభను జయప్రదం చేయండి



–కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 21 న గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో జరుగు ఐఎన్ టి యుసి మహాసభను జయప్రదం చేయాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐఎన్టియుసి నాయకుల అత్యవసర సమావేశం సి.ఆర్.క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ గోదావరిఖని బృందావన్ గార్డెన్‌లో "10:00" గం:ల నుండి జరుగు ఐఎన్టియుసి మహాసభలో పాల్గొనాలని కొత్తగూడెం ఏరియా నాయకులకు పిలుపునిచ్చారు. ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా: జి.సంజీవ రెడ్డి,సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మంత్రులు, శాసనసభ్యులు పాల్గొనున్నారని తెలిపారు. మహాసభలో సింగరేణి సంస్థ పరిరక్షణ, సింగరేణి కార్మికుల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. కావున ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, శనగరపు కుమార్ స్వామి, డి శంకర్ బాబు, సాగర్, బ్రాంచ్ నాయకులు, గోల్కొండ నవీన్, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్, గుగ్గల శ్రీనివాస్, సతీష్, టిఆర్ఎస్ రాజు, కొప్పుల కుమార్, వెంకటేశ్వర్లు, జి.శంకర్,శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, దూలం ప్రవీణ్, సత్యనారాయణ, క్రాంతి, వెంకట్, నాగేశ్వరావు ,రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము



–ఈ నెల 23 న దేవాలయంలో చండీహెూమం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో శుక్రవారంను పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం చేసారు. అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్ధప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి. సుదర్శన్ , అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

–ఈ నెల 23 న దేవాలయంలో చండీహెూమం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహెూమం" ఈనెల 23వ తేదీన మంగళవారం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ చండీహెూమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహెూమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెనని తెలిపారు. చండీహెూమంలో పాల్గొన్న



దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడునన్నారు. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హెూమం చేయబడునని తెలిపారు. హెూమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెనని, పూర్తి వివరములకు ఫోన్ నెం. 9866923261 లేదా 6303408458 ల వారిని సంప్రదించాలన్నారు.


# కాంగ్రెస్ సేవాదళ్ సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి




– జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావు

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – ఈనెల 20న హైదరాబాద్ లోని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్ వెనుక ఉన్నటువంటి ఇందిరా భవన్ లో జరిగే కాంగ్రెస్ సేవాదళ్ సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో అసెంబ్లీ, బ్లాక్ స్థాయిలో, మండల స్థాయిలో, బూత్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో, సేవాదళ్ పాత్ర గురించి చర్చించి, ప్రజలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఐదు న్యాయ పత్ర మేనిఫెస్టోను, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆరు గ్యారెంటీల అమలు విషయమై చర్చించి, విస్తృతంగా పనిచేయుటకు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల్ని ప్రజల వద్దకు తీసుకుపోవటానికి సేవాదళ్ కార్యకర్తలు పని చేయుట గురించి నిర్వహించే ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్నటువంటి సేవాదళ్ జిల్లా నాయకులు, నియోజకవర్గ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు అందరూ తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరారు.

## వేసవి క్రీడా శిక్షణా శిబిరాలునిర్వహించుటకు సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తుల ఆహ్వానం



కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)– రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఎటీఎస్) సహకారంతో జిల్లా యువజన క్రీడల కార్యాలయము, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు 14 సం.ల లోపు బాల బాలికలకు జిల్లాలో ప్రాచుర్యం పొందిన క్రీడలలో గ్రామీణ ప్రాంతములలో నిర్వహించబోయే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్ రెసిడెన్షియల్) లకు గాను సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు,వ్యాయామ ఉపాధ్యాయులు నుండి దరఖాస్తులు కోరడమైనదని జిల్లా యువజన క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, జాతీయస్థాయి క్రీడాకారులు ఐతే వారు సాదించిన ప్రగతికి సంబందించిన ధ్రువపత్రముల కాపీలను కూడా దరఖాస్తు వెంట జత పరచవలెను. ఒక్కొకరు ఏదేని ఒక్క క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసుకొనవలెను.గ్రామీణ ప్రాంతములలో స్థానికంగా వుండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తులను జి–19, జిల్లా యువజన క్రీడల కార్యాలయము, కలెక్టరేట్, వ్యక్తిగతంగా 24 ఏప్రిల్ 2024 సాయంత్రం 4 గం. లోగా సమర్పించవలెను.ఇందుకు సంబందించిన ఇతర వివరములకు జిల్లా యువజన క్రీడల కార్యాలయములో సంప్రదించాలని తెలిపారు.

# మంత్రి తుమ్మలపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### –తుమ్మలకు హాని కలిగించాలని చూస్తే సహించేది లేదు
### –కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామనర్సయ్య, మొహమ్మద్ అతహార్

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ప్రదాత, రైతుల పక్షపాతి, రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడైన తుమ్మలపై దాడి కుట్ర చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు పాయం రామనర్సయ్య, మొహమ్మద్ అతహార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంత మంది అరాచకవాదులు అక్కసుతో తుమ్మలపై దాడికి పధక రచన చేయడం దాని ద్వారా భయోత్పాతాన్ని సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవాలని చూడడం వారి అవివేకమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ముఖ్యంగా ఏజెన్సీ మండలాల ప్రజలకు అభివృద్ధి ప్రదాతను ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు. ఒకప్పుడు 1984 నుండి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుంటే ఆనాటి నక్సలైట్ పార్టీలు, కమ్యూనిస్టులే తుమ్మలకు బ్రహ్మరథం పట్టారని చెప్పారు. కొంతమంది అరాచక వాదులు చేసే అరాచకాలకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మంత్రి తుమ్మలపై మీరు ఎన్నిసార్లు రెక్కీలు చేసిన ఆయన వెంటే ప్రజలు వెన్నంటి ఉంటారని చెప్పారు. మా సహనానికి కూడా ఒక హద్దు ఉంటుందని, తుమ్మల ఒకసారి కన్నెర్ర చేస్తే ఉమ్మడి జిల్లా ప్రజలు విజృంభిస్తే ఎలా ఉంటుందో రుచి చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ, తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మంత్రిని మీరు నిలువరించలేరని అన్నారు. మీ కుట్రలు కుతంత్రాలు ఆపి అభివృద్ధికి తోడ్పడాలని, తుమ్మలతో కలిసి రావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర వెంకన్న, సిరినోముల శ్రీనివాసరావు, తాళ్లపల్లి వెంకన్న, బూరుగడ్డ నాగేష్, తులం ముత్తిలింగం, కరకపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

